## సదరంకు వచ్చే వారు ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలి



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వికలాంగులకు సంబంధించిన సదరం పరీక్షలను డాక్టర్ అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదరంకు వచ్చే వారు తప్పనిసరిగా వారికి సంబంధించిన ధృవీకరణ పత్రాలతో తప్పని సరిగా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ లీలా వతి, డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, డాక్టర్ సలావుద్దీన్‌లు ఉన్నారు.

## 12వ రాష్ట్ర అంతర్‌జిల్లాల పురుషులు, స్త్రీలు డేట్



**కావలిరూరల్, మే01 ప్రభాతవార్త :** ఈ నెల 2వ తేదీనుండి 4వ తేదీవరకు తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరుగు 12వ రాష్ట్ర అంతర్‌జిల్లాల పురుషుల, స్త్రీల డేట్ జరగనున్నందున గురువారం నెల్లూరులో ఏపిఈఎంసీఎల్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి చేతులమీదుగా క్రీడాకారులకు కబడ్డీ కిట్స్ ను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరుజిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, సెక్రటరి వి.శ్రీనివాసులు, టోర్నమెంట్‌కు మహిళలు, పురుషులు కబడ్డి కిట్లు స్పాన్సర్ కుండ మహేంద్ర బాబు, అంతర్జాతీయ క్రీడాకారులు పి.సతీష్ (ఇండియన్ రైల్వేస్), పి.సురేష్ (ఇండియాపోస్టల్), సీనియర్ క్రీడాకారులు దారా విజయ్‌బాబు, చింతల అశోక్, క్రీడాకారులు, క్రీడాకారిణిలు పాల్గొన్నారు.

## వైభవంగా శోభాయాత్ర



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** శ్రీ సత్యానంద మహర్షుల వారి అధిష్టాన మంది ప్రారంభోత్స వ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం ఇనమడుగు గ్రామంలోని హరేరామ ఆశ్రమం నుంచి సత్యానంద ఆశ్రమం వరకు గురువారం సాయంత్రం శోభాయాత్ర కార్యక్రమాన్ని అత్యంత వేడుకగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానంద మహర్షుల వారి విగ్రహాన్ని ప్రత్యేకంగా పూల రథంలో ఏర్పాటు చేసి ఇనమడుగు గ్రామ పురవీధుల్లో ఈ శోభాయాత్ర కన్నులపండువగా జరుగుతూ సత్యానంద ఆశ్రమం వరకు చేరుకుంది. ఈ శోభాయాత్రలో భువనేశ్వరి పీఠాధిపతి శ్రీ కమలానంద భారత స్వామి, సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామి, హరిద్వార్‌కు చెందిన శ్రీ విశ్వేశ్వరానంద గిరిజీ మహరాజ్, వివేకానంద గిరిజీ మహరాజ్, ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతులు పరిపూర్ణానంద గిరి స్వాముల వారు, శ్రీ కాళహస్తి సుఖ బ్రహ్మాస్త్ర పీఠాధిపతులు విద్యా స్వరూప గిరి స్వాములవారు, రాజమండ్రికి సంబంధించిన సాధుశీల మఠానికి సంబంధించిన జ్ఞానాభాయ్ మాతాజీవారు, కోరూట్లుకు చెందిన హరిప్రియానంద మాతాజీ, పెద్ద సంఖ్యలో స్వాములు ఉన్నారు.

## పెన్షనర్స్ సంఘం కార్యాలయంలో ఘనంగా మేడే వేడుకలు



**కావలిరూరల్, మే 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో కావలితాలూకా పెన్షనర్స్ సంఘం కార్యాలయంనందు గురువారం మేడే వేడుకలు ఘన ంగా నిర్వహించడం జరిగింది. పెన్షనర్స్ సంఘం అధ్యక్షు లు ఆకుల రమణయ్య అధ్యక్షతన మేడే సందర్భంగా కావలి మున్సిపల్ డీఈ సాయిరాం చేతులమీదుగా 20 మంది మున్సిపల్ కార్మికులకు చేతిగ్లౌజులు, చెప్పులు, టవళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు పాల్గొని మేడే అంతరార్థము, ప్రాధాన్యతల గురించి వివరించడం జరిగింది. దేశప్రగతికి కార్మికులు, కర్షకులు రెండు రథచక్రాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సహఅధ్యక్షులు పూడిటాకు రవికుమార్, కార్యదర్శి జలజనాభయ్య, ట్రెజరర్ యేవూరు వెంకయ్య, కార్యవర్గ సభ్యులు సుధాకర్, రహ్మతుల్లాఖాన్, సచివాల అడ్మిన్ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిపాల శంకర్‌రెడ్డి సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారి షిరిడీ సాయిబాబా మందిరం ప్రాంతంలో పచ్చిపాల శంకర్‌రెడ్డి సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ చలివేంద్రంను ఏర్పాటు చేశారు. గత 22 సంవత్సరాలుగా సాయిబాబా మందిరం ఛైర్మన్ పచ్చిపాల సుజాతమ్మ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాలను నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని దివంగత పచ్చిపాల విజయలక్ష్మి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ పచ్చిపాల రాజా విక్రమ్‌రెడ్డి సహకారంతో ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ి, ఆలయ అర్చకులు జగదీష్ స్వామి, పచ్చిపాల కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మేడే సందర్భంగా గుడ్డసంచులు పంపిణి



**కావలిరూరల్, మే 1 ప్రభాతవార్త :** కావలి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కావలి పట్టణంలోని రైతుబజార్‌వద్ద గురువారం పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ప్లాస్టిక్ కవర్లు వద్దు గుడ్డసంచులు ముద్దు అని వెయ్యి గుడ్డసంచులు ఉతంగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యాపీసేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఫనీబాషా, టైలర్స్అసోసియేషన్ అధ్యక్షులు ఎం.రమేష్, గౌరవ సలహాదారులు పెంచలయ్య, కోశాధికారి పి.వేణు, ఆర్గనైజర్ షేక్.జమీర్, కమిటి సభ్యులు శ్రీను, శ్రీహరి, గోపి, వెంకటరావు, రమేష్, రామారావు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## సాదు మాధవరావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బుర్రా



**కందుకూరు, మే 1, ప్రభాతవార్త :** కందుకూరు టౌన్ 14వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు సాదు మాధవరావు తండ్రి ఇటీవల అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. గురువారం మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ వారి స్వగృహంకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కిచెన్ గార్డెన్, న్యూట్రి గార్డెన్, ఏటీఎం మోడల్ గార్డెన్‌లపై అవగాహన



**దగదర్తి, మే 1, ప్రభాతవార్త :** దగదర్తి మండలానికి చెందిన పరిసేన్నపేట గ్రామంలో ఖరీఫ్ సీజన్‌ను పురష్కరించుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు కిచెన్ గార్డెన్, న్యూట్రి గార్డెన్, ఏటీఎం మోడల్ గార్డెన్‌లపై తాత్వికంగా మాత్రమే కాక, ప్రాక్టికల్ డెమోలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ మండల టీం లీడర్ హరి చందన, ఎన్ఎఫ్ఏ రాష్ట్ర స్థాయి అధికారి సుమాంజలి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వారు స్వయంగా సహాయక బృందాల సభ్యులతో కలిసి వివిధ మోడళ్లను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా రైతులు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు మంచి ఉత్సాహం కనపరిచారు. ఈ సందర్భంగా సుమాంజలి మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పెరటి తోటలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా కూరగాయాలు, ఆకు కూరలు మొదలైనవి ఇంట్లోనే ఉత్పత్తి చేసుకోవచ్చు. తద్వారా మార్కెట్లో లభించే కల్తీ ఆహార పదార్థాలకు బదులుగా స్వచ్ఛమైన, పోషకాహారంతో కూడిన ఆహారం అందుబాటులోకి వస్తుంది. ఇది కుటుంబ ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, కొంత మేర ఆదాయాన్ని కూడా కలిగిస్తుందని వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలలోని సామర్థ్యంతో కూడిన బోధన



**కలువాయి మే 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విద్యాబోధనతోపాటు అన్ని రకాల వసతులను విద్యార్థులకు అందించడంలో ప్రత్యేక మైన చర్యలు చేపడుతుందని ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ తెలిపారు. బి.విఎస్ ఆర్ జడ్‌పి హైస్కూల్ ప్లస్ ప్రధానోపాధాయులు ఎస్‌డి అబ్బాస్ అలీ అద్వర్యంలో గురువారం ఎన్‌రోల్ మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని స్దానిక ఎస్‌సి కాలనీ నందు పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గోని ప్రతి విద్యార్థి ప్రవేటు పాఠశాలలకు పోకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ప్రభుత్వం అందిస్తున్న విద్యా కానుక, తల్లికి వందనం,మధ్యాహ్న బోజన పథకం తదితర అంశాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిహెచ్ మల్లికార్జునరెడ్డి,బి శ్రీనివాసులు,జి.వి రమణయ్య,ఎం.రాంబాబు,సుందరరామయ్య,జానకిరామయ్య, ఓపిఎస్ రవిశంకర్,సిఆర్ఎంపి కె మహేష్ తదితరులు న్నారు.

## మోహన్‌రెడ్డిని పరామర్శించిన మెట్టుకూరు



**సీతారామపురం మే 1 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని ఒగూరువాండ్ల పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు యారవ మోహన్‌రెడ్డి తల్లి యారవ వెంకట సుబ్బ మ్మ ఇటీవల మరణించిన విషయం విదితమే అయితే ఆమె ఉత్తర క్రియలు గురువారం ఒగూరువాండ్ల పల్లి గ్రామంలో జరిగాయి. ఈ ఉత్తర క్రియల కార్యక్రమానికి మాజీ రాష్ట్ర పోలీస్‌హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ టిడిపినేత మెట్టుకూరు చిరంజీవిరెడ్డి హాజరై య్యారు .అనంతరం యారవ మోహన్‌రెడ్డి కుటుంబసభ్యులను చిరంజీవిరెడ్డి పరామర్శి ంచారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట మండల టిడిపినాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి,సోమన బోయిన శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యంగా ఉండండి- వైసీపీ నేత బుర్రా మృతుని కటుంబసభ్యులకు బుర్రా ఓదార్పు

**వలేటివారిపాలెం మే 1 ప్రభాతవార్త :** కష్టాలలో ధైర్యంగా ఉండాలని కందుకూరు వైసీపీ ఇన్‌చార్జీ మరియు కనిగిరి మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కొల్లూరి మాధవరావు కుటుంబ సభ్యులకు సూచించారు. గురువారం ఆయన అత్తంటివారిపాలెం విచ్చేశారు.మృతుడు కొల్లూరి మాధవరావు కుటుంబ సభ్యులను పరామరి ్శంచారు.సంఘటనా వివరాలను మృతుని తండ్రి నరసయ్యను అడిగి తెలుసుకున్నారు.మాధవరావు మరణం తీర్చలేని లోటన్నారు.మృతుని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన మండల పార్టీ అధ్యక్షుడు అనుమోలు లక్ష్మీనరసింహంతోపాటు పలువురు వైసీపీ నేతలతో కలిసి మండలంలోని అత్తంటి వారిపాలెం విచ్చేశారు.ఈ గ్రామ నివాసి కొల్లూరి మాధవరావు సోమవారం వలేటివారిపాలెం సమీపాన జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన విషయం పాఠకులుకు విధితమే..ఈ నేపద ్యంలో ఆయన మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.మాధవరావు అకాల మరణం దారుణమన్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులుకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేతలు నలమోతు చంద్రమౌళి, గుత్తా గోపి, ఇరపని అంజయ్య, మర్రి అంజయ్య, పెగడా సుధాకర్, కొల్లూరి నరసింగరావు, మాజీ డీలరు లక్ష్మీనారాయణ,గంగాడి వెంకటరావు, సంగా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పాముకాటుతో బాలుడు మృతి



**చేజర్ల మే 1 ప్రభాతవార్త :** చేజర్ల గిరిజన కాలనీలో గత రాత్రి పాముకాటుకి గురై 8 సంవత్సరాల బాలుడు నాగులూరు . ఉమామహేష్ గిరిజన బాలుడు మృతి చెందడం జరిగింది.ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా పాముకాటుకు గురై మృతి చెందాడు.దీంతో బాలుడు తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగి పోయారు.

## పెన్షన్‌తో అవ్వాతాతల ముఖంలో ఆనందం



**సీతారామపురం మే 1 ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో భాగంగా గురువారం సీతారామపురం పంచాయితీలోని పడమటి వీధి నందు సచివాలయం సిబ్బందితో కలిసి వృద్ధులకు పెన్షన్ నగదును టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అవ్వాతాత మొఖంలో చిరునవ్వును చిరస్దాయిగా ఉంచడానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు 4 వేల రూపాయాలు పెన్షన్ చేశారని అదే విధంగా సుమారు లక్ష వితంతు పెన్షన్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకే దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుమతి పాల్గొన్నారు.

## జమ్మలపాళెంలో ఎన్‌టిఆర్ భరోసా పించన్లు పంపిణిచేసిన ఎంఎల్ఎ కాకర్ల గ్రామస్తుల ప్రశంశలు



**జలదంకి,మే1 ప్రభాతవార్తః** ఎన్‌టిఆర్ భరోసా పించన్ల పంపిణిలో పాల్గొని అభాగ్యులకు అందజేసి వారిని అక్కున చేర్చుకొని అందరి ప్రశంశ లందుకున్న ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ చర్యలను అందరు కొనియాడారు.గురువారం జలదంకి మండలం జమ్మలపాళెంలో ఎంఎల్ఎ కాకర్ల పించన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నాడు. ముఖ్యంగ వికలాంగులకు పించన్ నగదును అందజేసి వారితో ఆప్యాయతగ మాట్లాడి వారి కళ్ళలో ఆనందభాష్పాలను చూశారు. ఈ సందర్బంగ వృద్దులు,వితంతువులు ఎంఎల్ఎను ఆనుసరించారు. ఈసందర్బంగ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ మాట్లాడుతు దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పదకం ఎన్‌టిఆర్ బరోసా అని అన్నారు.కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన అనంతరం పించన్ 3వేలనుంచి 4వేలు రూపాయలకు పెంచిన ఘనతమన సిఎం చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు.అంతేకాకుండ స్పాస్‌కింద భర్త గతించని అనంతరం నేరుగ భార్యకు పించన్లు అందజేసేందుకు చర్యలు తీసుకొని ఎంతోమంది వితంతు మహిళలకుఅండగ నిలిచారని శ్లాఘించారు.పరిపాలన ధక్షతతో ముఖ్యమంత్రి చంద్రన్న మిగతా రాష్ట్రాకు ఆదర్శంగ నిలుస్తున్నారన్నారు.గత ఐదేళ్ళ వైసిపి పాలనలో వెయ్యి రూపాయల పించన్ విడతలవారీగ పెంచి మహాఘనతగ జగన్‌మోహన్‌రెడ్డి సాధించనట్లు ప్రచార ప్రగల్బాలు పలికారని ఎద్దేవసేశాడు.ప్రస్తుతం రాష్ట్రంలో అర్హులైన ప్రతివక్కరికి పార్టీల కతీతంగ పించన్ అందుతుందని హర్షద్వానాలమద్య ప్రకటించారు.ఈకార్యక్రమంలో ఎంఎల్ఎ వెంట మండలపార్టి అధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి,నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి,యువత అధ్యక్షుడుమునగాల తిరుమలరెడ్డి,పంచాయతి నాయకులు నాయకులు నక్కా మాధవరావు.గ్రామకమిటి అధ్యక్షుడు షేక్ ఖాజావలి,మనోజ్‌కుమార్ యాదవ్,సర్పంచ్ బుర్రి శ్రీవేణి, ఎంపిడిఓ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్రం



**కావలిరూరల్, మే01 ప్రభాతవార్త :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 135వ మేడే సందర్భంగా ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో గురువారం కావలి పట్టణ సీపిఐ కార్యాలయం నుండి బారీ ర్యాలీ ప్రదర్శనతో మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుని అనంతరం ఎఐటియుసి జిల్లా జాయింట్ సెక్రటరి రాజగోపాల్ జెండా ఆవిష్కరణను చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజగోపాల్, రైతుసంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లి అంకయ్యలు మాట్లాడారు. 1886లో పనిగంటల తగ్గింపుకై వీరోచిత పోరాటంలో తుపాకీ తూటాలకు బలైన చికాగో అమరుల రక్తంలోనుంచి ముంచిఎత్తిన జెండా అని అన్నారు. ఆ నాడు బ్రిటీష్ తెల్లదొరలను ఎదిరించి పోరాడి ప్రాణతర్పణచేసి సాధించుకున్న చట్టాలు, హక్కులు నేటి పాలకులు తుంగలోతొక్కుతూ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల పొట్టగొడుతున్నారని తెలియచేశారు. 44వ కార్మిక చట్టాలు నాలుగు లేబర్‌కోడ్‌లు తెచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగసంస్థలు మొత్తం ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్నారని తెలియచేశారు. కార్పొరేట్ శక్తులకు రుణాలు, రాయితీలు ఇస్తూ గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ పేద,మధ్యతరగతి వర్గాలపై భారం మోపుతున్నారని తెలియచేశారు. అట్టడుగువర్గాలు మరింత నిరుపేదలవుతున్నారని మన దేశసంపద తరలిపోతుందని ప్రజలపై ఏకీకృతపన్నుగా జియస్‌టిలు రూపొందించి సగటు మనిషిని పన్నులభారంతో నడ్డి విరుస్తున్నారని తెలియచేశారు. చిన్నతరహాపరిశ్రమలు అనేకం మూసివేతకు గురై లక్షలాదిమంది కార్మికులు ఉపాధికోల్పోయారని తెలియచేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పర్మినెంట్ చేయాలని సమానపనికి సమానవేతనం ఇవ్వాలని తెలియచేశారు. స్కీం కార్మికులకు కనీసవేతనాలు ఇవ్వాలని కార్మికులు పోరాడిసాధించుకున్న 8 గంటల పనిదినానికి స్వస్తిపలికి 12 గంటల పనివిధానం తీసుకువచ్చేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తహతహలాడుతున్నాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు తన్నీరు వెంకట్, ఆదినారాయణ, ఎఐటియుసి కావలి కార్యదర్శి వై.రవి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు దమ్ము దుర్గాబాబు, వై.భారతి, తన్నీరు పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్‌బాల్ ఉచిత వేసవి క్రీడాశిక్షణ

**కావలిరూరల్, మే01 ప్రభాతవార్త :** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా క్రీడాసాధికార సంస్థవారి ఆధ్వర్యంలో కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాల క్రీడాప్రాంగణంనందు బాస్కెట్‌బాల్ క్రీడలో ఉచిత వేసవి క్రీడాశిక్షణాశిబిరములు నిర్వహిస్తున్నట్లు విట్స్ ఇంజనీరింగ్ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి.జోసఫ్ సుకుమార్, పి.భాస్కర్‌రావులు తెలియచేశారు. 16 సంవత్సరాల వయసులోపు గల బాలబాలికలు అర్హులని తెలియచేశారు. మే నెల 1వ తేదీనుండి 31వ తేదీవరకు బాస్కెట్‌బాల్ ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియచేశారు. ఆసక్తిగల బాలబాలికలు మే నెల 1వ తేదీ ఉదయం 6 గంటలకు లేదా సాయంత్రం 4:30 గంటలకు బాస్కెట్‌బాల్ కోర్టులో హాజరుకావలెనని తెలిపారు. ఉదయం, సాయంత్రం రెండుపూటలా శిక్షణ ఉంటుందని తెలియచేశారు.

## కావలి డివిజన్ బైక్ మెకానిక్ అసోసియేషన్ భారీ బైక్‌ర్యాలీ




**కావలిరూరల్, మే01 ప్రభాతవార్త :** మేడే సందర్భంగా కావలి డివిజన్ బైక్‌మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం భారీ బైక్‌ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ కావలి జెండాచెట్టువద్దనుంచి టీచర్స్ కాలనీవరకు జరిగింది. ఈ ర్యాలీలో బైక్‌మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అన్వర్‌బాషా, కావలి డివిజన్ బైక్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాబు, గౌరవ సలహాదారులు ఎం.మాలకొండారెడ్డి, మోటారుబైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో సీనియర్ బైక్ మెకానిక్‌లను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అన్వర్‌బాషా మాట్లాడారు. బైక్ మెకానిక్‌ల అభివృద్ధికి మోటారుబైక్ మెకానిక్ అసోసియేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియచేశారు.

## కలువాయిలో ఘనంగా మేడే వేడుకలు



**కలువాయి మే 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కలువాయిలో సిఐటియు యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో గురు వారం మేడే సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు.ఈ సందర్భంగా స్దానిక విద్యు త్‌శాఖ కార్యలయం సమీపంలో జెండా ఆవిష్క రణ కార్యక్రమాన్ని స్థూపం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఓఒయ్య ప్రసాద్ ,కృష్ణమూర్తి,శ్రీను, శరత్‌బాబు,వెంకటేష్,చందు తదితరులు పాల్గొన్నారు.

## 92శాతం పించన్లు పంపిణి



**వరికుంటపాడు,మే1,ప్రభాతవార్తః** మండలంలో ఎన్‌టిఆర్ బరోసా పించన్లను 92శాతం పంపిణి చేసినట్లు ఎంపిడిఓ వేణుగోపాల్‌రావు తెలిపాడు.ఆయన రామాపురం,వరికుంటపాడు,వేంపాడుగ్రామాల్లో పించన్ల పంపిణీని తనిఖీ చేశాడు.స్వయంగ తానే లబ్దిదారులవద్దకు వెళ్ళి పించన్లు పంపిణి చేయడంతోపాటు సమయానికి సిబ్బంది పించన్లు అందిస్తున్నారా లేదా అని అడిగితెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో డిఎ మహేష్,ఎంసిఓ రమణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం



**రాపూరు,మే1ప్రభాతవార్త :** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా రాపూరు మేజర్ పంచాయితీలోని పంచాయితీ పారిశుధ్యసిబ్బందికి గురువారం ఘన సన్మానం నిర్వహించారు. రాపూరు యంపీడీఓ మారెళ్ళ భవాని చేతుల మీదుగా పంచాయితీ కార్యదర్శి కవిత,జనసేన నాయకురాలు కోండాపురం కస్తూరి ఈ సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులకు శాలువా కప్పి,పూలమాల వేసి దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. యంపీడీఓ భవాని మాట్లాడుతూ పంచాయితీలో పారిశుధ్య కార్మికులు చేసే సేవలు ఎనలేనివని అన్నారు. వారు చేస్తున్న సేవలకు ఎంత చేసినా తక్కువేనని,వారి సేవలకు గుర్తుగా వారికి కార్మికుల దినోత్సవం రోజున చిరు సత్కారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ సందీప్,గిరిజన నాయకుడు భూపతి జయరామయ్య తదితరులున్నారు.

## మండలంలో రెపరెపలాడిన ఎర్ర జెండాలు



**మనుబోలు మే 1 ప్రభాతవార్త :** మేడే సందర్భంగా మనుబోలు మండలంలోని కోదండరామపురంలోని పిడూరు రోడ్డు మరియు జాతీయ రహదారి ఆటో స్టాండ్ మరియు కాగితాలపూర్‌రోడ్డు ఆటోస్టాండ్ వద్ద ఇంకా పలు చోట్ల కూడళ్ళలో సిపిఎం ఆటో యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు. గ్రామాలలో ఎక్కడ చూసిన ఎర్ర జెండాల రెపరెపలు కనిపించాయి. కార్మికులు ఆటోలకి ఎర్ర జెండాలు కట్టుకొని పురవీధులలో తిరిగారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు మరియు ఆటోయూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## పుస్తక సమీక్షతో బహుళ ప్రయోజనాలు



**వింజమూరు, మే 1, ప్రభాతవార్త :** ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరమైన అనేక రకాల పుస్తకాలను సమీక్షించుకుని ఏదీ అవసరమో ఎంచుకుని చదివినట్లయితే జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని అలా అలా బహుళ ప్రయోజనాలు పొందవచ్చని వింజమూరు శాఖ గ్రంథాలయాధికారి జ్యోతి కొండయ్య తెలిపారు. గురువారం గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా మూడో రోజు పుస్తక సమీక్ష కార్యక్రమం జరిపించారు. ఈ సందర్భంగా ఆయన పాఠకులను ఉద్దేశించి మాట్లాడుతూ నిరంతరం జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడమే ఉత్తమ లక్షణం అన్నారు. అలాంటి జ్ఞానాన్ని సంపాదించడం కోసం పలు రంగాలకు చెందిన పుస్తకాలను ఎంచుకుని వాటనిఇ పట్టించినట్లయితే అందులో ఉన్న విజ్ఞానం అలవడుతుందన్నారు. విజ్ఞానాన్ని సంపాదించడం కోసం నిరంతరం చదవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో మన దేశంలో ఉన్న మేధావులు మైళ్ళకొలది దూరం వెళ్లి గ్రంథాలయాలలో కూర్చుని సమయం చూసుకోకుండా పుస్తకాలను చదువుతూ ఉన్నత శిఖరాలను చేరుకున్న వారందరో ఉన్నారన్నారు. వారి మార్గాలను అనుసరిస్తూ మనం కూడా అత్యుత్తమమైన మార్గంలో ఉండాలని లక్ష్యంగా పఠన సాగించాలన్నారు. అప్పుడే అనుకున్నది సాధించగలమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

## అకస్మాత్తుగా మృతి చెందిన ఏడీఏ రామిరెడ్డి



**వింజమూరు, మే 1, ప్రభాతవార్త :** వింజమూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా పని చేస్తూ గురువారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. ఎప్పటి లాగే బుధవారం ఆయన తన విధులు ముగించుకుని ఇంటికి వచ్చారు. గురువారం ఉదయాన్నే 7.30గంటల వరకు ఇంటి క్రింది భాగంలోనే ఉండి పేపర్ చదువుతూ తరువాత పైన ఉన్న తన గదిలోకి వెళ్లి ఉండగా క్రింద ఇంట్లో ఫోన్ పదే పదే వస్తూ ఉండడంతో తన సతీమణి క్రింద నుండి పిలిచినప్పటికి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆమె ఫోన్ తీసుకొని పైకెళ్లగా మంచంపై పడిపోయారని, పడి పోయి ఉండడం గమనించి వెంటనే తట్టి లేపినప్పటికి లేవకపోవడంతో వైద్యులకు ఫోన్ చేయగా వైద్యులు వచ్చి పరీక్షించగా అప్పటికే మృతి చెందారని తెలియజేసినట్లు ఆమె తెలిపారు. రామిరెడ్డి మొదట 1995 లో ఆత్మకూరులో ఏవోగా బాధ్యతలు నిర్వహించారు. 1997లో వింజమూరు ఏవోగా బదిలీపై వచ్చారు. అనంతరం పదోన్నతిపై ఏడీఏగా బాధ్యతలు స్వీకరించారు. తదనంతరం తెలుగుగంగ బదిలీపై వెళ్లారు. తిరిగి 2019 న వింజమూరు ఏడీఏగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన డీడీఏగా పదోన్నతి జాబితాలో ఉన్నట్లు తెలిపారు. ఆయన మండలంలోని రైతులకు అందించిన సేవలను పలువురు ప్రశంసించారు. ఆయన భౌతిక దేహాన్ని జేడీఏ సత్యవాణి, డీడీఏ శివన్నారాయణ, ఏడీఏ నాగరాజు, వింజమూరు, ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని ఏవోలు, వ్యవసాయ శాఖ సిబ్బంది సందర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. తన కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు.

## ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ మృతి



**బిట్రగుంట మే 1 ప్రభాతవార్త:** బోగోలు ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న రేవూరు గోవిందరావు(57) గురువారం అనారోగ్య కారణాలవల్ల అకాల మృతి చెందారు. ఈయన మండలంలో సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, ఇన్చార్జ్ ఎంపీడీవోతో పలు హోదాల్లో పనిచేశారు ఆయన కాల మృతికి ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఎంపీపీ మేకల సుజాత, జడ్పిటిసి మద్దిబోయిన కీర్తన, వైసీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, టిడిపి మండల కన్వీనర్ ఎం నాగేశ్వం రావు, పలువురు ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు సంతాపాన్ని వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గోవిందరావు స్వగ్రామం అల్లూరు లో శుక్రవారం అంత్యక్రియ నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ప్రజలకు చెత్త కేంద్రాలపైన అవగాహన



**బుచ్చి మే 1 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మం డలం లోని చెల్లాయపాళెం, నాగ మాంబాపురం గ్రామ పంచాయితీలో చెత్త సేకరణా కార్యక్రమాన్ని డివిజనల్ పంచాయితీ అధికారి డాక్టర్ పుట్టా రమణయ్య, డిప్యూటి ఎంపిడిఒ నారాయణరెడ్డి పరిశీలించారు. జిల్లా పంచాయితీ రాజ్ అధికారి వారి ఆదేశాల మేరకు ఈ పరిశీలన చేసినట్లు వారు తెలిపారు. చెత్త సేకరణా కేంద్రాన్ని పరిశీలించి ఐబిఆ ర్ఎస్ కాల్స్ గురించి ప్రజ లకు అవగాహన కార్య కమాన్ని నిర్వహించా రు. అలాగే డిప్యూటి ఎంపిడిఒ నారాయణరెడ్డి ప్రత్యేకంగా కోందూరు పాళెంను కూడా పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామల సర్పంచ్‌లు, కార్యదర్శులున్నారు.

## ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల పై కేంద్ర ప్రభుత్వ విభాగాలకు ఫిర్యాదు

**నెల్లూరు కలెక్టరేట్, మే 1, ప్రభాతవార్త:** ప్రహల్గాం ఉగ్రదాడి పరిణామాలపై దేశంలో కాంగ్రెస్ నేతల వైఖరి వివాదాస్పదంగా ఉంది. ప్రధాని మోదీని ఈ దేశ ఇంటర్నల్ థ్రెట్స్, మనదేశంలో మతాల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయి. అతని వల్లనే ఉగ్రదాడి దాడి జరిగిందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల వ్యాఖ్యలు వి రగిలించే కుట్రపూరితంగా ఉన్నాయి. దేశ భద్రత దృష్ట్యా వైఎస్ షర్మిల అనుసరిస్తున్న విధానాలపై ప్రత్యేక నిఘా ను ఏర్పాటు చేయాలని భారత రాష్ట్రపతి,భారత ఉపరాష్ట్రపతి, భారత ప్రధానికి, కేంద్ర హోంశాఖకి, సెంట్రల్ ఇంటెలిజెన్స్‌కు, రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర ఎక్స్ వేదిక ద్వారా బిజెపి నేత మిడతల రమేష్ ఫిర్యాదు చేశారు.

## విద్యార్థినీ విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం



**విడవలూరు, మే 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులకు వేసవివిజ్ఞాన శిబిరం లైబ్రేరియన్ నిరూప ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లైబ్రరీ విశిష్టత పుస్తకాలను చదవడం వలన కలిగే లాభా లపై అవగాహన కలిగించారు. ఈ కార్య క్రమం లో ఎస్పీవో శేఖర్, పద్మావతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బాబి, ప్రవీణ్



**కొడవలూరు, మే 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొడవలూరు మండలం గుండాలమ్మ పాలెం గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు కొడవలూరు ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు తువ్వార ప్రవీణ్ కుమార్, సిద్ధార్థ, గోళ్ళ బాబి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పెన్షన్ల పంపిణీ



**కొడవలూరు, మే 1, ప్రభాతవార్త :** మండలం యల్లాయపాలెం గ్రామపంచాయతీ గ్రామ నత్తం గ్రామంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలమేరకు టిడిపి నాయకులు పొన్నూరు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ సచివాలయం సిబ్బందితో వేగవంతం చేశారు. పేద ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి క్రమం తప్పకుండా ప్రతినెల ముందంజలోనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, వినయ్, ఆదిశేషయ్య పాల్గొన్నారు.

## రైలు ఢీకొని మహిళ మృతి

**నెల్లూరు క్రైమ్, మే 1, ప్రభాతవార్త:** రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన నెల్లూరు నగరంలోని సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. సుమారు 35 - 40 ఏళ్ళ మధ్య వయసు కలిగిన మృతురాలు నలుపు తెలుపు టాప్, బ్లాక్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టెం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## పెన్షన్ పథకం తెచ్చిందే టీడీపీ ప్రభుత్వం



**తోటపల్లిగూడూరు, మే 1, ప్రభాతవార్త :** దేశంలోనే మొదటి సారిగా పెన్షన్ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశ ంపార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ఘనతని సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గుర్తు చేశారు. గురువారం తోటపల్లిగూడూరు మండలంలోని ఇరుకంపల్లి పంచాయతీలో ఉన్న మిక్స్ కాలనీలో వృద్దులకు వితంతువులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ ఎన్టీ రామారావు గతంలో 30 రూపాయలతో ప్రారంభిస్తే నేడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.4వేలు చేసి వృద్దులను ఆదుకుంటున్నారని ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమాలు చేయాలంటే అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఒక చంద్రబాబునాయుడుకే సాధ్యమని కొనియాడారు. ప్రజలు సుభిక్షంగా సంతోషంగా ఉండాలనే లక్ష్యంతోనే చంద్రబాబు నాయుడు ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకొస్తున్నారని అందుకే ఆయనను పేదల పాలిట పెన్నిది అని పిలుస్తూ ఉంటారని ఆయన గుర్తు చేశారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమంతో పాటు అభివృద్ధి జరుగుతుందంటే అది ఒక్క చంద్రబాబునాయుడుకి సాధ్యమని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మి సురేంద్ర, చింతా సీతారామయ్య, చింత సుమన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండంలంలో ఘనంగా మేడే వేడుకలు



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో మేడే దినాన్ని పురస్కరించుకుని మండంలంలోని అన్ని ప్రాంతాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారంమండంలంలోని అన్ని ప్రధాన కూడళ్లలో తోరణాలతో కలకలలాడాయి. స్థానిక బజార్ సెంటర్, మైథిలి సెంటర్ తదతర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరించారు. అనంతరం సీపీఎం నాయకుడు శేషయ్య మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలను సాధిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు చోట్ల మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జెక్కా శేషమ్మ, నేతలు మల్లికార్జున్‌రెడ్డి, పెద్దబ్బయ్య, అఫ్రోజ్, మణి , సత్తార్, సర్దార్, ఎస్‌కే బాబు, శంకరయ్య, ప్రభాకర్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## స్వచ్ఛ గ్రామాలకు ప్రజలు సహకరించాలి




**(లేగుంటపాడు)కోవూరు, మే 1 ప్రభాతవార్త :** గ్రామాలన్నీ స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని గ్రామ సర్పంచ్ పోలంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో గురువారం ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసరెడ్డితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ మాట్లాడుతూ గ్రామస్తులు చెత్తను తడి చెత్త, పొడి చెత్త రూపంలో మీ ఇంటి దగ్గరకు వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలన్నారు. ఈ చెత్త ద్వారా రైతులకు ఉపయోగపడే ఎరువులను సంపద కేంద్రాల ద్వారా తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సలీమ్, తదితరులు ఉన్నారు.

## కోవూరు మండలంలో 95 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో గురు వారం పింఛన్ల పంపిణీ 7 గంటలకే ప్రా రంభం అయిందని, ప్రస్తుతానికి 95 శాతం పూర్తి చేయడం జరిగిందని ఎంఎ డీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో జరుగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి పలువురు వృద్ధులతో స్వయంగా మాట్లాడారు. పింఛన్ల పంపిణీ చేసే గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి పంఛన్ల పంపిణీ చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, తదితరులు ఉన్నారు.

## హోమియో వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి




**(,ఇనమడుగు) కోవూరు మే 1 ప్రభాతవార్త :** హోమియో వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఇనమడుగు హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల సందర్భంగా ప్రత్యేకంగా హోమియో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమియోలో అన్ని వ్యాధులు నయం చేసే మంచి మందులు కూడా ఉన్నాయని వాటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## యుటిఎఫ్ కార్యాలంనందు ఘనంగా మేడే వేడుకలు




**కావలిరూరల్, మే01 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటిఎఫ్) ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంనందు గురువారం యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించి మేడే వేడుకలను శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా కార్యదర్శులు ఐహెచ్‌ఎల్ ప్రసాద్, బెల్లం మధుసూధన్‌రావు అద్యక్షతన కావలి డివిజన్‌లోని అన్ని మండలశాఖ బాధ్యులు, జిల్లా నాయకులు, యుటిఎఫ్ కార్యకర్తలు ప్రపంచ కార్మికదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా గౌరవ అద్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడారు. మేడే అంటే శ్రమదోపిడీపై ప్రపంచ పీడితజనం విజయకేతనం, నిరసనగళం, నియంతృత్వంపై విజయం సాధించిన రోజని తెలిపారు. విముక్తి వియోచన పోరాటాలకు స్ఫూర్తి అని చీకటిలో ఉన్న జనంకు కాంతిరేఖ అని తెలియచేశారు. మేడే రోజుకు 8 గంటల పనిదినం సాధించబడ్డ రోజని సమానపనికి సమానవేతనం అనే డిమాండ్‌ను సమాజం ముందుకు తెచ్చిన రోజు మేడే అని తెలియచేశారు. పీడిత ప్రపంచ కార్మికులను ఏకం చేసిన రోజు అని తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పక్షాన కార్మిక, కర్షక ఉద్యోగుల, ఉపాధ్యాయులందరికి మేడే శుభాకాంక్షలు తెలియచేశారు.

**డాక్యుమెంట్లు పోయినవి**
నా తాలూకు 29.01.2022 తేది కావలి స.రి., ఆఫీసు దస్తావేజు నెం.501/2022 గా రిజిష్టరు కాబడిన ముసునూరు గ్రామ సర్వే నెం.784 శ్రీ విష్ణుప్రియ ఎస్టేట్స్ ప్లాటు నెం.149 కి సంబంధించిన లింకు డాక్యుమెంట్లు (1) 12.04.1993 తేది దస్తావేజు నెం. 751/ 1993 (2) 10.04.1987 తేది దస్తావేజు నెం. 659/1987 ను నేను 30.04.2025 తేదీన సిరిపురం నుండి ముసునూరు ప్లాటు వద్దకు బైక్ మీద పోవు చుండగా పోయినవి. దొరికినవారు తెలియజేయగలరు.
ATMAKURI VENKATA RAMANAIAH
Cell: 8096617992

## వాడ వాడలా ఘనంగా మేడే వేడుకలు

### -జెండా ఆవిష్కరణలు,తోరణాలతో ఎరుపెక్కిన సింహపురి





**నెల్లూరు,మే1ప్రభాతవార్త-విద్య:** సిపిఎం ,సిపిఐ, కార్మిక యూనియన్స్, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా నెల్లూరు కార్పోరేషన్ పరిధిలో అన్నీ ప్రధాన ప్రాంతాల్లో ఆయా పార్టీ నేతలు పార్టీ జెండాలను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. వెంకటేశ్వరపురం, గాంధీ గిరిజన కాలనీ, విజయాడెయిరీ సెంటర్, బోసుబొమ్మ,మద్రాసు బస్టాండుసెంటర్, బొల్లినేని , వేదాయ పాలెం, బాలాజీనగర్, పులే విగ్రహం సెంటర్, ముత్తుకూరుగేట్ సెంటర్ తదితర ప్రాంతాల్లో మజ్జిగ చలి వేంద్రాలను నిర్వహించారు. అనంతరం నగరంలో బారీ ర్యాలీని చేపట్టారు.

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం నగరంలోని స్థానిక బాలాజీనగర్‌లోనిఆ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఆవిష్కరించారు. అనంతరం అక్కడనుండి ర్యాలీగా పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం వద్దకు చేరుకున్నారు. పార్టీ నేతలు, మహిళా నాయకులులు పుచ్చలపల్లికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతు కార్మికహక్కుల సాధనకోసం ఎన్నో పోరాటాలు సాగించటం జరిగిందన్నారు. 8 గంటల పని దినాల కోసం చికాగో నగరంలో బట్టల మిల్లుల్లో కార్మికులు పోరాటాలు చేసిన అనేకమంది అములై వారి వారి హక్కులను కాపాడుకోవటం జరిగిందన్నారు. 140 సంవత్సరాల క్రితం జరిగిన ఈ పోరాటాల ద్వారా దక్కిన ఫలాలను నేటికి కార్మికులు పొందుతున్నారన్నారు. అలాగే అనేక హక్కులను పోరాటి సాధించుకోవటం జరిగిందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన 44కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో యజమానులకు అనుకూలమైన లేబర్ కోడ్‌లను తీసుకువస్తుందన్నారు. దీనిని వ్యతిరేఖంగా మే20న దేశ వ్యాప్తంగా అన్నీ సార్వత్రికసంగాలతో కలిసి సమ్మెచేయటం జరుగుతుందన్నారు. కార్మికులకు మరింత మెరుగైన సౌకర్యాలు, మెరుగైన జీవితాన్ని ఇవ్వాల్సిన ప్రభుత్వం వారి జీవితాలతో ఆటుకోవటం దారుణమన్నారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేసి కార్పోరేట్ శక్తులకు కేంద్రం రాయితీలను ఇవ్వటం విచారకమన్నారు. అనంతరం బోసు బొమ్మ సెంటర్ నుండి మద్రాసు బస్టాండు వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, అత్తిమూరి శ్రీనివాసులు, అశోక్, కామా క్షమ్మ, జైకుమార్, ఎం.మోహనరావు, మస్తాన బీ, షాభినాబేషం, అన్నపూర్ణమ్మ, అజయ్ పాల్గొన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో :** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని స్థానికి సంతపేట లోని ఆ పార్టీ జిల్లా ప్రదాన కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించి అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాటాడుతు 1886 మే 1 న అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన నరమేధం నుండి పుట్టిందే ఎర్రజెండా అని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం అనేక మంది అసువులు బాసారనిపేర్కొన్నారు. వారి త్యాగాల స్ఫూర్తి తో 8 గంటల పనిదినాలను సాధించుకోవటం జరిగిందన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోరాడి సాధించిన పని గంటల హక్కు లను తుంగలో తోక్కుతున్నాయన్నారు. దీనిని నివారించేదుకు కార్మిక శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు దామా అంకయ్య, రామరాజు, సిరాజ్, నాగేంద్ర, నాగేంద్రసాయి, వినోదిని, వనజ,షకీర్, యూసుఫ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఏఐఎఫ్‌టియూ(న్యూ) ఆధ్వర్యంలో** నగరంలోని స్థానిక సండే మార్కెట్‌లో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మేడేని పురస్కరించుకుని ఎఐఎఫ్‌టియూ (న్యూ) జెండాను ఆవిష్కరించారు. అలాగే మిని బైపాస్ లోని జివిఆర్ఆర్ కళాశాల సెంటర్‌తోపాటూ స్థానిక జనశక్తి నగర్‌లో ఏఐఎఫ్‌టియూ(న్యూ) జిల్లా నాయకులు పసుపులేని యానాదయ్య పార్టీ జెండాను ఆవిష్కరించి , అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే బాషా, ఆర్ సుబ్బరాయుడు,



# ఆత్మకూరు అభివృద్ధికి ఆశీస్సులు అందించండి

**-మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



**ఆత్మకూరు,మే1,ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఆశీర్వదించాలని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు . గురువారం ఆత్మకూరులో జరిగిన ప్రజా వేదిక బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈమేరకు రామనారాయణరెడ్డి కోరారు. తొలిసారిగా ఆత్మకూరు నియోజకవర్గం సోమశిలకు ముఖ్యమంత్రి వచ్చినప్పుడు ఆత్మకూరు మెట్ట ప్రాంతానికి తాగు,సాగునీరు అందించేందుకు సోమశిల హైలెవల్ పనులు మొదలు పెట్టాలని కోరారని అపనులను మరింత వేగవంతం చేయాలని సిఎంను కోరామన్నారు. ఈప్రాంత యువత సాంకేతిక విద్య కోసం విఎస్‌యు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, ఇందుకు సహకరించాలని, నియోజకవర్గ చరిత్రలో ఈ రోజు సువర్ణ అక్షరాలతో లిఖించదడిన రోజు అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఇ పార్కులకు ప్రారంభోత్సవం, శంఖుస్థాపనలు ఆత్మకూరు నుంచే శ్రీకారం చుట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. గతంలో నారంపేటలో ఒక పరిశ్రమ వస్తుందని ఆశించామని అయితే గత ప్రభుత్వం ఆపరిశ్రమను ఇక్కడి రాకుం డా అడ్డుకుందన్నారు. అలాంటి పరిస్థితి నుంచి నేడు సుమారు 300పరిశ్రమలను ఏర్పాటే లక్ష్యంగా సిఎం చంద్రబాబు నాయుడు నారం పేట ఎంఎంఎస్ఎంఇపార్కును ప్రారంభించారన్నా రు. ఇది ఆలోచన ఉన్న నాయకుడి పని తీరుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో నెల్లూరుజిల్లా ప్రాధాన్యత పెరిగిందని, ఒకవైపు రామాయపట్నం పోర్టు, బిపిసిఎల్ కంపెనీ, ఫిషింగ్ హార్బర్లు, ఇండోసోల్ కంపెనీ, ఎంఎస్ఎంఇ పార్కులతో జిల్లా రూపు రేఖలుమారనున్నాయన్నారు.ఈ పరిశ్రమల ఏర్పాటుతో వేలమందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. నారంపేట ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటుతో తమ బిడ్డలు తమకళ్ళముందే ఉద్యోగాలు చేసుకుంటారని ఈ ప్రాంత యువత తల్లిదండ్రులు కాంక్షిస్తున్నారన్నారు. ఆత్మకూరు అభివృద్ధికి తమ అభ ్యర్థనలపై సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సిఎం చంద్రబాబును కోరారు.

**స్వర్ణాంధ్ర నిర్మాణానికి ఒక శక్తివంతమైన అడుగు పడింది :** మంత్రి శ్రీనివాస్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న , మధ్యతరహా పరిశ్రమల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కీలక అడుగు పడిందని ఇందుకు ఆత్మకూరు నుంచే సిఎం చంద్రబాబు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో 175నియోజక వర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కులను అభివృద్ధి చేఁసి పరిశ్రమల ఏర్పాటుతో లక్షలాది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. 11ఎంఎస్ఎంఇ పార్కులు ప్రారంభోత్సవం, 39ఎంఎస్ఎంఇ పార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంఖుస్థాపనలు చేశారు. 1500ఎకరాల్లో 600కోట్లతో ఈ పార్కులను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ పార్పుల ఏర్పాటుతో రాష్ట్రంలో స్వర్ణాంధ్ర నిర్మాణానికి ఒక శక్తివంతమైన అడుగు పడిందన్నారు.

**చంద్రబాబు మన రాష్టానికి మౌంట్ ఎవరెస్ట్ :మంత్రి టిజి భరత్** రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి టిజి భరత్ మాట్లాడుతూ 175 ఎంఎస్ఎంఇ పార్కుల ఆలోచన చంద్రబాబుకు రావడం అరుదైన విశేషంగా మనందరి అదృష్టంగా భావించాలన్నారు. విజనరీ లీడర్‌కే ఇలాంటి ఆలోచనలు వస్తాయ న్నారు.

సుమారు 10నెలల కాలంలో రాష్ట్రంలో 8.50 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం చంద్రబాబుకు ఉన్న బ్రాండ్ వలనే సాధ్యమైందన్నారు. సిఎం స్ఫూర్తితో రాష్ట్రంలో అన్ని పార్కులు కూడా ఎపిఐఐసి ద్వారా శరవేగంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పి ఎం.కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ ఎం.కార్తీక్, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావ్, మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంచర్ల శ్రీహరినాయుడు , ఎంఎల్‌సి బల్లి చక్రవర్తి ఆత్మకూరు నియోజకవర్గంలోని ఎన్‌డిఏ కూటమి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాద ఘటన అత్యంత విషాదకరం

### - మానవత్వం చాటుకున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం వద్ద జరిగిన కా రు ప్రమాదంలో ఐదు మంది మెడికో వి ద్యార్థులు,మరో వ్యక్తి మృతిచెందడంఅ త్యంత విషాదకరమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో బుధ వారం జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందిన వెంకటరమణయ్య మృతదేహానికి గురువారం ఆమె వారి ఇంటికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య భార్యతోనూ, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు.

**- వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా రూ. లక్షల ఆర్థికసాయం** కారు ప్రమాదంలో ఇంటి యజమానితో పాటు ఇళ్లు కూడా ధ్వంసం కావడం అత్యంత బాధాకరమని, ఆ కుటుంబానికి తమ వంతుగా వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా రూ. లక్ష అంతజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి ఈ కుటుంబానికి మరింత సహాయం అందించేలా తనవంతు చర్యలు తీసుకుంటానన్నారు. తమకు ఆసరాగా ఉంటారనుకున్న మెడికల్ కాలేజీ విద్యార్థులు ఐదు మంది మృతిచెందడం తమను తీవ్రంగా కలిచివేసిందన్నారు. భవిష్యత్తులో వైద్యులుగా ఉండాల్సిన వారు ఈ కారు ప్రమాదంలో మృతిచెందడం అత్యంత విషాదకరమన్నారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతున్నామని, అదేవిధంగా బాధిత కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని, గాయపడిన మరో విద్యార్థి త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆ కాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం ఫెస్టివల్ కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సీనియర్ పార్టీ నాయకులు కోదూరు కమలాకర్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, అడపాల శ్రీధర్‌రెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, పిచ్చిక మధు సూదన్‌రావు, ఎస్‌కే జహంగీర్, కె. ఆదినారాయణ, కొమరి ప్రసాద్, పెద్ద సంఖ్యలో నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రమాదం జరిగిన ఇంటిని , ధ్వంసమైన కారును నిశితంగా పరిశీలించారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** సత్యానంద ఆశ్రమంలో సత్పురుష సమాగం సందర్భంగా ఆలయంలోని మహదేవునికి ప్రత్యేకమైన అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా రుత్వికుల పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి హారతి కార్యక్రమాన్ని అందించి అనంతరం పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భారతదేశంలోని అనేక రాష్ట్రాల నుంచి పీఠాధిపతులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భువనేశ్వరి పీఠాధిపతి శ్రీ కమలానంద భారత స్వామి, సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామి, హరిద్వార్‌కు చెందిన శ్రీ విశ్వేశ్వరానంద గిరిజీ మహ రాజ్,వివేకానంద గిరిజీ మహరాజ్, ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతులు పరిపూర్ణానంద గిరి స్వాముల వారు, శ్రీ కాళహస్తి సుఖ బ్రహ్మాస్త్ర పీఠాధిపతులు విద్యా స్వరూప గిరి స్వాములవారు, రాజమండ్రికి సంబంధించిన సాధుశీల మఠానికి సంబంధించిన జ్ఞానాభాయ్ మాతాజీవారు, కోరుట్లుకు చెందిన హరిప్రియానంద మాతాజీ, పెద్ద సంఖ్యలో స్వాములు ఉన్నారు.



## మేకపాటి,బొమ్మిరెడ్డిలను సన్మానించిన అల్లారెడ్డి



**ఆత్మకూరు,మే1,ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని, జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిలను గురువారం నెల్లూరులోని మేకపాటి నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మున్సిపల్ విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. తనను రాష్ట్రస్థాయి పదవికి ఎంపిక చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర స్థాయి పదవి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో అందరి సమిష్టి సహకారంతో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని ఆనంద్‌రెడ్డి పేర్కొన్నారు.

## సంస్కృతి , సాంప్రదాయాలను మనమే పరిరక్షించుకోవాలి





**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** మరుగున పడిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను మనమే పరిరక్షించు కోవాల్సిన అవసరం ఉందని పూజ్యశ్రీ భువనేశ్వరిపీఠాధిపతులు, హిందూ దేవాలయాల పరిరక్షకుడు కమలానంద భారత స్వామీజీ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన భాష, మన సంస్కృతిని తెలియజేస్తుందన్నారు. ప్రధానంగా దేవునికి ఇష్టమైన భాష తెలుగే అన్నారు. త్రిలింగ దేశమని మన రాష్ట్రానికి పేరు ఉందని, ప్రతి చిన్నారికి ప్రాథమిక దశ నుంచే తెలుగు భాషను స్వచ్ఛంగా మాట్లాడడం అలవాటు చేయాలన్నారు. అన్నాన్ని అన్నం అనే పలకాలని,రైస్,మమ్మీ ,డాడి అనే పదాలను వద్దని ఈ సంద ర్భంగా సమావేశంలో పాల్గొన్న మహిళామణులకు తెలియజేశారు.ఈ సత్యానంద ఆశ్రమంలో అనేకమంది స్వామీజీలు, పీఠాధిపతుల పాదస్పర్శతో ఎంతో పునీతమైందన్నారు. దేవుని ఉనికిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక దశ నుంచి ప్రతి చిన్నారికి భాగవతం, భగవద్గీత, రామాయణంపై అవగాహన కల్పించాలన్నారు. సంస్కృతి సాంప్రదాయాల వెనుక ఒక శాస్త్రీయత దాగి ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన పరిస్థితి ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. మానవుని జీవితంలో మనిషి తర్వాత ప్రధానమైనది కుటుంబమేనన్నారు. కుటుంబ వ్యవస్థ లేకపోతే మనిషి పరిపూర్ణతను సాధించలేడన్నారు. ప్రస్తుతం కుటుంబ వ్యవస్థ బలహీన పడుతున్న కారణంగా సమాజంలో పరిస్థితులు దారుణంగా తయారయ్యాయన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ సత్పురుష సమాగం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామి మాట్లాడుతూ ఈ సత్యానంద ఆశ్రమాన్ని స్థాపించిన సత్యానంద మహర్షి వలన ఇనమడుగు గ్రామం విశ్వ వ్యాప్తంగా తెలిసిందన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ఇప్పటికే భారతదేశంలోని అనేక రాష్ట్రాల నుంచి మహాత్ములు, పీఠాధిపతులు, మఠాధిపతులు వచ్చారని, వారిచ్చే దివ్యసందేశ ప్రవచనాలను ప్రతి ఒక్కరూ ఆకళింపు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. హరిద్వార్‌కు చెందిన శ్రీ విశ్వేశ్వరానంద గిరిజీ మహరాజ్, వివేకానంద గిరిజీ మహరాజ్, ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతులు పరిపూర్ణానంద గిరిస్వాములవారు, శ్రీ కాళహస్తి సుఖ బ్రహ్మాస్త్ర పీఠాధిపతులు విద్యా స్వరూప గిరి స్వాములవారు, రాజమండ్రికి సంబంధించిన సాధుశీల మఠానికి సంబంధించిన జ్ఞానాభాయ్ మాతాజీవారు, కోరుట్లుకు చెందిన హరిప్రియానంద మాతాజీ, స్వాములు ఉన్నారు.

## పది పలితాలలో డివిజన్ స్దాయిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్దినికి సిఎం సన్మానం



**చేజర్ల మే 1 ప్రభాతవార్త** ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్షా ఫలితాలలో చేజర్ల మండలంలోని లుంబిని ఇంగ్లీషు మీడియం ప్రవేటు విద్యాలయానికి చెందిన విద్యార్దినికి 596 మార్కులు సాధించి ఆత్మకూరు డివిజన్ స్దాయిలో అగ్రస్దానంలో నిలిచన షేక్ అఫ్రీన్‌తాజ్ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గురువారం ఆత్మకూరులో శాలువాతో సన్మానించారు. లుంబిని పాఠశాల విద్యార్దులు మొదటి 5 మంది విద్యార్దులను శాలువాల తో సన్మానించి అభినందించారు. కాగా ఉడతా అనూషా 594 మార్కులు,మెంటా లహరి 594 మార్కులు,వివి సాయిచరణ్ 593 మార్కులు సాధించారు. ఉత్త ఫలితాలు సాధించడం పట్ల లుంబిని విద్యాలయం కరస్పాండెంట్ బి రమేష్ ఉపాధ్యాయిని, విద్యార్దులను హర్షం వ్యక్తం చేశారు.

## జెంఎస్‌రెడ్డి వర్దంతి లో పాల్గొన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి మాజీ ఎంపి ఆదాల



**మనుబోలు మే 1 ప్రభాతవార్త** మండల కేంద్రమైన మనుబోలులోని పామాయిల్ ఫ్యాక్టరీ సమీపంలో జెఎస్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని కుమారుడు భక్తు వత్సల్‌రెడ్డి రాధికరెడ్డిలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ ఎంపిఆదాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతు జక్కావెంకయ్య జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అదే విధంగా ఆయన కుమారుడు జెఎస్‌రెడ్డి ఎంతో ఆప్యాయంగా పలకపెంచే వారని తెలిపారు. నెల్లూరు నగరంలో క్యాన్సర్ హాస్పటల్ చిల్డ్రన్స్‌పార్క్ టౌన్ హాల్ ధారా దత్తం చేశారని వివరించారు. భక్త వత్సలరెడ్డి రాధికరెడ్డి ఆయన ఆశయాలు కొనసాగిస్తు స్వామి నారాయణ స్కూల్‌కు 14 ఏకరాలు హాస్పటల్ నిర్మాణానికి మూడు ఏకరాలు విరాళంగా సమర్పించడం గర్వకారణం అన్నారు. ఎలాంటి రాజకీయాలకు సంబంధం లేకుండా పెద్ద మనస్సుతో సేవలను కొనియాడారు. జెఎస్‌రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వారు మాట్లాడుతు జెఎస్‌రెడ్డి సేవలు చిరస్మరణయమని అన్నారు. అంతకుముందు జెఎస్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి చెన్నై బెంగుళూరు నుండి పారిశ్రామిక వేత్తలు రాజకీయ నాయకులతో పాటు మండల వ్యాప్తంగా పార్టీల కతీతంగా పాల్గొన్నారు.విజయడైరీ చైర్మన్ రంగారెడ్డి పిడూరు మాజీ సర్పంచ్ సాయి మోహన్‌రెడ్డి,ముంగర విజయబాస్కర్‌రెడ్డి నిడిముసలి శ్రీనివాసులురెడ్డి వెందోటి నిడుముసలి శ్రీనివాసులురెడ్డి వెందోటిబాస్కర్‌రెడ్డి కలికి వేణుగోపాల్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన క్రికెట్ పోటీలు



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** వేసవి సమయంలో యువత చెడు అలవాట్లకు లోను కాకుండా క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని పీఈటీ ఎన్. జాన్సన్ సూచించారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ షుగర్ ఫ్యాక్టరీ గ్రౌండ్‌లో గురువారం కోవూరు మండల స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి పోటీల్లో పాల్గొనడం వలన క్రీడాకారుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. వైసీపీ సీనియర్ నేత జానా గౌడ్ మాట్లాడుతూ మే నేల నాల్గవచ తేది వరకు ఈ క్రికెట్ పోటీలు జరుగుతాయని, ఈ పోటీలో గెలుపొందిన మొదటి బహుమతి 15 వేలు, రెండవ బహుమతి 10 వేలు, మూడవ బహుమతి 5 వేలు , వీటితో పాటు బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్, ఆల్ రౌండర్‌కు ప్రత్యేక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చే బ్రహ్మోత్సవాల పోస్టర్ అవిష్కరణ




**రాపూరు,మే1ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను గురువారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అవిష్కరించారు. వెంకటగిరిలోని ఎమ్మెల్యే కార్యలయంలో దేవస్థానం సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామిలతో కలసి ఎమ్మెల్యే స్వామి వారి బ్రహ్మోత్సవాల పోస్టర్,కరపత్రాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మోత్సవాలకు సంబందించి జరుగుతున్న ఏర్పాట్లను డిసిని అడిగి తెలుసుకున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. భక్తులకు కావలసిన అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల సేవా కమిటీ సభ్యుడు జనసేన నాయకుడు తోట క్రిష్ణయ్య,రాపూరు మండల టిడిపి నాయకుడు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, తదితరులున్నారు.

## జి.అయ్యవారిపల్లెలో పిడుగు పాటు



**ఉదయగిరి, మే 1, ప్రభాతవార్త** మండల పరిధిలోని కొండ కింద గ్రామాలలో ఒకటైన జి.అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం భారీగా పిడుగు పాటు చోటు చేసుకుంది. ఇప్పుడు పాటు వల్ల మానవాళికి జంతుజలానికి ఎలాంటి ప్రమాదం లేకపోయినప్పటికి వ్యవసాయ పొలాల కంచ మాత్రం పూర్తిగా దగ్ధమైపోయింది. అంతే కాకుండా ఆ గ్రామంతో పాటు పరిసర గ్రామాలలోని విద్యుత్ పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. పిడుగు పడిన ప్రదేశాన్ని చూసి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా విరివిగా తరలివచ్చారు. ప్రతినిత్యం కంచె వెంబడి గేదులు, ఆవులు మేస్తూ ఉంటాయని అదృష్టవశాత్తు ఈ రోజు అవి లేకపోవడంతో అపార నష్టం తప్పిందని గ్రామస్తులు అంటున్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ



**బుచ్చి మే 1 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాను సారం, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు బుచ్చిరెడ్డిపాళెం నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య 8 వవార్డులు మరి కొన్ని వార్డులలో పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అందర్ని ఆప్యాయతగా పలకరించి పెన్షన్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మైనార్టీనా యకులు షేక్ ఫర్వీ న్, సుభాహాని, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ బీద విస్తృత పర్యటన



**నెల్లూరు, మే 1, ప్రభాతవార్త-వైద్యం** మే 2వ తేదీన ప్రజా రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవం సందర్భంగా జరగనున్న ప్రధాని నరేంద్రమోదీ సభా ఏర్పాట్లపై గుంటూరు జిల్లా ప్రత్తిపాడు, గుంటూరు వెస్ట్ తాటికొండ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ప్రధాని సభకు విజయవంతం కోసం గుంటూరు జిల్లా నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే ప్రజలకు రవాణా, ఆహారం, మంచినీరు సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో నిర్వహిస్తున్న చరిత్రాత్మక సభకు లక్షలాదిగా తరలి రావాలని బీద రవిచంద్ర కోరారు.

## బుచ్చిరెడ్డిపాళెం అపస్మా సభ్యుల సమావేశం



**బుచ్చి మే 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం అపస్మా సభ్యుల సమావేశం స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో విచ్ ప్రెసిడెంట్ ఆయూబ్‌ఖాన్ అద్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా అద్యక్షులు నేలనూతల శ్రీదర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎస్ఎస్‌సి పరీక్షఫలితాలను ఉత్తీర్ణత సాధించిన బుచ్చి అపస్మా కరస్పాండెంట్ మిత్రులను అభినందించారు. 275 మంది విద్యార్దులు పరీక్షలకు హాజరై 259 ఉత్తీర్ణులైనారు 97 శాతం ఉత్తీర్ణత వీరిలో 580 పైన మార్కులు 75 మంది విదార్దులు సాధించారు. 594 మార్కులతో మండల ఫస్టు సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో 463, మందికి 269 మంది పాస్ 58 శాతం పాస్ పర్సటెంజ్ ఈ సందర్బంగా జిల్లా అద్యక్షలు నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు వేసవి సెలవులను కరస్పాండెంట్ హాయిగా గడపడానికి లేకుండా అధికారులు ప్రతి రోజు ఏదో ఒక నివేదిక అడుగుతున్నారు. దయచేసి మేము సెలవలు అయిపోయిన తరువాత మీ నివేదిక అంతా కూడా అందజేస్తమన్నారు. ఈ సందర్బంగా అన్ని పాఠశాలలు వేసవి సెలవులు ఎవరు తరగతులు నిర్వహించకుండా సంతోషంగా గడపాలని తెలిపారు. మంచి ఫలితాలు సాధిస్తున్న ప్రవేటు పాఠశాలలకు తల్లిదండ్రుల యొక్క సహాయ సహాకారాలు మాకు లభిస్తున్నాయని వారికి అభినందనలు తెలుపుతూ అలాగే ప్రవేటు పాఠశాలలకు బుచ్చిరెడ్డిపాళెంలో అన్ని పాఠశాలలు కలిసి సుమారుగా కోటి నలభై లక్షలు రూపాయాలు రావాలని కరస్పాండెలు తెలియజేశారు. ఈ సందర్బంగా తల్లిదండ్రులు బకాయిలను చెల్లించి ప్రవేటు పాఠశాలలను ఆదరించాలని కోరారు. నియోజకవర్గ కార్యదర్శి మల్లేశ్వరరెడ్డి ఇతర కరస్పాండెంట్ వ్యక్తులు పాల్గొన్నారు.

## కండలేరులో 45.243 టీయంసీల నీటిమట్టం

**రాపూరు,మే1ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో గురువారం ఉదయం నాటికి జలాశయంలో 45.243 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 270 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కుల చోప్పున మొత్తం 350 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కొడవలూరు, మే 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆయనకే సాధ్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గుండాలంపాలెం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవ్వ తాతలకు రాష్ట్ర ముఖ్యమంత్రి క్రమం తప్పకుండా ముందంజలో పెన్షన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభించేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.